# బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గడువు పెంపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీని వచ్చే ఏడాది జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012 డిసెంబర్ 31 వరకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేపట్టగా, తెలంగాణ ఏర్పడ్డాక 2016 జూన్ 30 వరకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గడువును ప్రభుత్వం పెంచింది. ఈ గడువు కూడా పూర్తి కావడంతో మరోసారి కాలపరిమితి 2017 జూన్ 30 వరకు పెంచుతూ మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ ఉత్తర్వులు జారీ చేశారు.